# సాంఘిక శాస్త్ర అధ్యయనాలు- విద్యా ప్రణాళిక

1. విద్యా ప్రణాళికను ఆంగ్ల భాషలో ఏమంటారు?

జ. కరికులం

2. కరికులమ్‌ను లాటిన్ భాషలోని ఏ పదం నుంచి తీసుకున్నారు?

జ. కర్రిర్రె

3. కర్రిర్రె అంటే అర్థం?

జ. పరుగు పందెం బాట **లేదా** ధావన పథం **లేదా** ఎవరైనా ఒక వ్యక్తి గమ్యస్థానాన్ని చేరుకోవడానికి పరిగెత్తే మార్గం

4. విద్యాసంస్థ ఎంపిక చేసి సంఘటిత పరిచిన మొత్తం బోధనాభ్యసన కార్యక్రమ సముదాయం?

జ. విద్యా ప్రణాళిక

5. విద్య అంతిమ లక్ష్యానికి వాస్తవరూపం ఇచ్చి ఆచరణలో పెట్టడానికి ఉపాధ్యాయునికి అందుబాటులో ఉండేది?

జ. విద్యా ప్రణాళిక

6. వృత్తి లేదా ఉద్యోగ రంగంలో వ్యక్తులను పట్టభద్రులుగా చేయడం లేదా ధ్రువీకరణ నిమిత్తం కావాల్సిన అర్హత కలిగించేందుకుగాను విద్యార్థికి పాఠశాల సమకూర్చే బోధనాంశాలు, అనుభవాలతో కూడిన సాధారణ సమగ్ర ప్రణాళిక అని నిర్వచించినవారు?

జ. కార్టర్ వి.గుడ్

7. విద్యా ప్రణాళిక అంటే పాఠశాల్లో సాంప్రదాయకంగా బోధించే విద్యాపరమైన విషయాలు మాత్రమే కాదు. పాఠశాలలోను, తరగతిలోను, గ్రంథాలయంలోను, ప్రయోగశాలలోను, వర్క్‌షాపుల్లోను, ఆటస్థలాల్లోను ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య ఏర్పడే వివిధ నియత, అనియత కార్యకలాపాలు జరుగుతాయి. అని నిర్వచించిన కమిషన్?

జ. సెకండరీ విద్యా కమిషన్

8. అభ్యసనానికి సంబంధించిన ప్రణాళికను విద్యా ప్రణాళిక అంటారు. అని నిర్వచించిన వారు?

జ. వాల్టర్ లౌరా

9. కళాకారుడు(ఉపాధ్యాయుడు) అతని ఆదర్శాలకు (ఉద్దేశాలు, లక్ష్యాలకు) అనుగుణంగా అది స్టూడియోలోని(పాఠశాలలోని) ముడి పదార్థాన్ని(విద్యార్థిని) మలచడానికి (తీర్చిదిద్దడానికి) ఉపయోగించే నిమిత్తం అతని చేతుల్లో ఉన్న ఒక పనిముట్టు అని నిర్వచించిన వారు?

జ. కన్నింగ్ హామ్

10. విద్యార్థి మానసికంగా, శారీరకంగా, భావావేశపరంగా, ఆధ్యాత్మికంగా నైతికంగా వికాసం చెందే నిమిత్తం అతనికి తోడ్పడడం కోసం ఒక కార్యక్రమాన్ని ఏర్పరచాలి. అని నిర్వచించిన వారు?

జ. క్రో అండ్ క్రో

11. అమెరికాలో విద్యా ప్రణాళిక అధ్యయన క్రమానికి మారుపేరు?

జ. ట్రిల్లిగాం (అమెరికాలో 1934లో)

12. విద్యా ప్రణాళిక, పాఠశాల మార్గదర్శనంలో శిశువులు పొందే వాస్తవ అనుభవాలు సంకలితంగా ఏర్పడింది. అని నిర్వచించినవారు?

జ. 1943లో క్రోంకేజివెల్

13. శిశువుకు ఏయే అనుభవాలను పాఠశాల ఏ విధంగా వినియోగిస్తుందో లేదా శిశువును ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తుందో అవన్నీ విద్యా ప్రణాళికగా ఏర్పడతాయని నిర్వచించినవారు?

జ. ముర్రే

14. ప్రణాళిక అంటే కేవలం బడిలో పిల్లలు నేర్చుకోవాల్సిన విషయ వస్తువు కాదంటూ, అభ్యాసకులు, తమ ఉపాధ్యాయులు ఆశించే లక్ష్యాలను ఏయే పాఠశాల అనుభవాల ద్వారా సాధిస్తారో అవన్నీ విద్యా ప్రణాళికలో ఉంటాయని వ్యాఖ్యానించారు?

జ. సేలం, అలెగ్జాండర్ అనే రచయితలు

15. తరగతి గదిగాని, ఆట మైదానం గాని, బడివెలుపల గాని అభ్యసనాన్ని ప్రభావితం చేసేందుకు పాఠశాల సాగించే కృషి సాకల్యమే?

జ. విద్యా ప్రణాళిక

16. పాఠశాల సమస్త విద్యా కృత్యాలకు సంబంధించింది?

జ. విద్యా ప్రణాళిక

17. విశాలమైంది?

జ. విద్యా ప్రణాళిక

18. పాఠ్యక్రమం దేని నుంచి ఆవిర్భవిస్తుంది?
జ. విద్యా ప్రణాళిక

19. లక్ష్య ప్రధానమైంది?
జ. విద్యా ప్రణాళిక

20. విషయవస్తువు ప్రధానమైంది?
జ. పాఠ్యక్రమం

21. బడిలోని దైనందిన ఆచరణకు దర్శినిగా ఉండేది?
జ. పాఠ్యక్రమం

22. పాఠశాల జీవితంలో అభ్యసనకు దారి తీసే సకల కార్యకలాపాలకు ప్రతీక?
జ. విద్యా ప్రణాళిక

23. పది మౌలిక విద్యా ప్రణాళిక రంగాలను గుర్తించినవారు?
జ. 1986 జాతీయ విద్యా విధానం

24. పాఠ్య ప్రణాళికను, బోధనాంశాలను నిర్మించే బాధ్యతను ఎవరికి కేంద్ర ప్రభుత్వం అప్పగించింది?
జ. జాతీయ విద్యా శిక్షణ, పరిశోధన మండలి

25. 1988లో పాఠశాల దశ అంతటికి జాతీయ స్థాయిలో విద్యా ప్రణాళికను తయారు చేసినవారు?
జ. ఎన్‌సీఈఆర్‌టీ

26. కనీస స్థాయిలో ప్రతి విద్యార్థి పొందగలిగిన అభ్యసన స్థాయిలను గుర్తించినవారు?
జ. ఎన్‌సీఈఆర్‌టీ

27. మన విద్యాప్రణాళికలు ఎవరి ప్రకారం సంస్కరణ చెందుతున్నాయి?
జ. మన జాతీయ విద్యా విధానం(1986)

28. భారత ప్రభుత్వంలోని మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రచురించిన పథకం?
జ. కార్యాచరణ పథకం

29. ఏ పథకంలోని వివిధ విషయాలను దృష్టిలోకి తీసుకొని మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల స్థాయిలోని విద్యా ప్రణాళికు సంస్కరించింది?
జ. కార్యాచరణ పథకం

30. భారత ప్రభుత్వం 1992లో నియమించిన సంఘం?

జ. జాతీయ సలహా సంఘం

31. పాఠశాల విద్యార్థుల అభ్యసనంలోని భారాన్ని పరిశీలించిన సంఘం?

జ. జాతీయ సలహా సంఘం

32. విద్యా ప్రణాళికను అంచెలవారీగా మన ప్రభుత్వం ఏ సంవత్సరంలో మన పాఠశాలల్లో ప్రవేశపెట్టింది?

జ. 1993- 94

33. పాఠ్యాంశాలు దేనిని అలవర్చుకోవడానికి దోహదం చేయాలి?

జ. విశాల దృక్పథం

34. సాంఘిక అధ్యయన పాఠ్యాంశాల్లో ఏ కార్యకలాపాలకు అవకాశం ఉండాలి?

జ. ఆచరణ యోగ్యమైన

35. సాంఘిక అధ్యయన పాఠ్యాంశాలకు వేటికి భావి కాలంలో జరిగే అభ్యసనంతో మిలితమై ఉండాలి?

జ. సనేహిత కార్యపరత్

36. సాంఘిక పరిసరాలకు సంబంధించి పాఠ్యాంశాల అధ్యయనానికి ప్రాథమిక దశలో మొదటి ఐదు తరగతుల్లో, ఏవిధంగా చేపట్టాలి?

జ. ప్రారంభ, పాఠ్యక్రమ విషయేతర

37. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల దశల్లో అధ్యయనానికి క్రమానుగతంగా ఏ విధంగా చేపట్టాలి?

జ. పాఠ్యక్రమ విషయ పరంగా

38. విద్యా ప్రణాళికా రచనలో ప్రధాన సూత్రం?

జ. ప్రయోజన సూత్రం

39. మన జాతీయ విద్యా విధానాన్ని(1986) 20వ శతాబ్దంలోని జీవనానికి చెందేలా రూపొందించడం జరిగింది?

జ. సంసిద్ధత

40. విద్యాప్రణాళికలో చోటు చేసుకున్న విషయం సమాజానికి విద్యార్థి వర్తమాన, ఉత్తర జీవితానికి ఉపయోగం అయి ఉండాలని ఏ సూత్రం నిర్దేశిస్తుంది?

జ. ప్రయోజన సూత్రం?

41. సామాన్యుడు సాధారణంగా తన పిల్లలు కేవలం అలంకారార్థం ఏవో కొన్ని నిరుపయోగమైన ముక్కలు ఏరుకోవాలని ఆశించినా, మొత్తం మీద భావి జీవితంలో వాళ్లకు ఉపయోగ పడే విషయాలే బోధించాలని వాంఛిస్తారు. భావి జీవితానికి ఉపయోగపడటానికి అతడు కచ్చితమైన అర్థంతోనే అవగాహన చేసుకుంటాడు అని విలువైన అభిప్రాయం తెలిపింది?

జ. సుప్రసిద్ధ విద్యావేత్త టి.పి.నన్

42. విద్యాప్రణాళిక దేనిగా ఉండాలి?

జ. సరళంగా, గతిశీలమై

43. సాంఘిక అధ్యయన విద్యా ప్రణాళిక వివిధ విషయాలు, కార్యకలాపాలు, అనుభవాలు, వంటి అంశాలకు అతిగా చోటు చేసుకోకుండా చక్కని సంతులనం నెలకొల్పాలి అని తెలిపే సూత్రం?

జ. సంతులన సూత్రం

44. ప్రత్యక్ష, పరోక్ష అనుభవం మధ్య వైయుక్తిక, సామాజిక లక్ష్యాల మధ్య, అనివార్య ఐచ్ఛిక విషయాల మధ్య విద్యాప్రణాళిక సముచిత సంతులనం నెలకొల్పాలి అని వివరించిన వారు?

జ. సఫయ, సైదా

45. ఏ సూత్రం వల్ల విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలు కళాత్మక ఆకాంక్షలకు అనుగుణంగా అత్యంత అభీష్టమైన వాటిని ఎంచుకొని అనుసరించడానికి అవకాశం కలుగుతుంది ?

జ. సమగ్రతా సూత్రం

46. విద్యా ప్రణాళికలో విషయం వైవిద్యంగా ఉందో లేదా అని చెప్పే సూత్రం?

జ. సమగ్రతా సూత్రం

47. విద్యా ప్రణాళిక అతని సృజనాత్మక శక్తికి అభివృద్ధి కలిగించే అభ్యసన అవకాశాలను కల్పించాలని తెలిపే సూత్రం?

జ. సృజనాత్మక సూత్రం

48. నేటి, రేపటి అవసరాలకు తగిన విద్యా ప్రణాళిక సృజన్మాతకమైన విషయాల పట్ల నిశ్చితమైన మొగ్గు చూపాలి. అని చెప్పిన విద్యావేత్త?

జ. రేమాంట్

49. విద్యార్థులు తదనంతర కాలంలో ఇతరులతో విజయవంతంగా సామరస్య పూర్వకంగా జీవించాలి అని తెలిపే విద్యా ప్రణాళికా సూత్రం?

జ. సఫల జీవిత సూత్రం

50. ప్రణాళికా కర్తలు ప్రధాన జీవిత సమస్యలు అధ్యయన, అభ్యసనలకు అవకాశం కలిగించే విధంగా ప్రణాళికను అమర్చాలి అని తెలిపే సూత్రం?

జ. సఫల జీవిత సూత్రం

51. ఆధునిక ప్రపంచంలో కలిసి మెలసి విజయవంతంగా జీవించడానికి కావాల్సిన సామర్థ్యాలను స్పష్టంగా పెంపొందించేటట్లు ప్రణాళిక రచన జరగాలి అని చెప్పిన వారు?

జ. ఎల్స్‌బీ, మెక్‌వెల్లీ

52. భావి జీవితానికి ఉపయోగకరమైన అనుభవాలు అందజేస్తూ పాఠశాల సత్వరంగా నిజజీవితానికి సంసిద్ధం చేసేందుకు యత్నిస్తుంది అని తెలిపే విద్యా ప్రణాళిక సూత్రం?

జ. సమగ్ర అనుభవాల సూత్రం

53. అనంతర జీవితోపయోగ్యాలైన అనుభవాలు ఆయాచితంగా అందిస్తూ విద్యార్థులను సత్వరంగా నిజ జీవితానికి ఆయత్తం చేసేందుకు పాఠశాల యత్నిస్తుంది అని తెలిపే సూత్రం?

జ. అనుభవాల సూత్రం

54. హక్కులు, ప్రత్యేక ప్రతిపత్తులు పొందడంలో వాటిని తమ స్వార్థ ప్రయోజనాలకు గాక సమాజ సంక్షేమానికి వినియోగించేటట్లు శిక్షణ ఉండాలి అని తెలిపే సూత్రం?

జ. పరిపూర్ణ ప్రవర్తనా రీతుల ఆర్జన సూత్రం

55. ప్రజాస్వామ్య జీవిత విధాన శిక్షణకు పాఠశాల రంగస్థలం కావాలి అని తెలిపే సూత్రం?

జ. యావజ్జీవిత వ్యాసాంగాల అంతర్లీనతా సూత్రం

56. ప్రజాస్వామ్య భావనకు వైఖరులను పెంపొందించే అన్నీ అనుభవాలను పాఠ్య ప్రణాళికలో పొందుపరచాలి అని తెలిపే సూత్రం?

జ. యావజ్జీవ వ్యాసాంగాల అంతర్లీనతా సూత్రం

57. కొత్త ఆశలు, ఆశయాలకు అనుగుణంగా విద్యా సైద్ధాంతిక ఆచరణాత్మక విధానాలు రూపొందాలని తెలిపే సూత్రం?

జ. పరిణామ నిత్యతా సూత్రం

58. ప్రజాస్వామిక సమాజంలో పాఠ్యప్రణాళిక నిశ్చలంగా ఉండలేదు నిరంతర పరివర్తన చెందుతూనే ఉంటుంది. అని చెప్పినవారు?

జ. క్రో & క్రో

59. పాఠ్యప్రణాళిక తన ప్రయోజనాన్ని సాధిస్తుంది. లేదా నిష్కర్ష చేసేందుకు అది నిరంతర పరిశీలనకు, విమర్శకు సంస్కరణలకు గురికావాలి. అని నిర్వచించిన వారు?

జ. జాన్ డీవీ

60. బాధ్యతా రాహితమైన బాల్య వినోదస్థాయి నుంచి ప్రౌఢుని క్రమబద్ధమైన పరిశ్రమ స్థాయికి దారి తీసేటట్లు జాగ్రత్తవహించాలి. అని తెలిపే సూత్రం?దాన్ని నిర్వచించినవారు?

జ. క్రీడా కృత్యాల అంతస్సంబంధ సూత్రం, టిపి నన్

61. పాఠశాలలు తమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను మలచుకుని వాటి అభ్యున్నతికి ఒక దానితో ఒకటి పోటీ పడకుండా ఉండడమే సమాధానం అని చెప్పిన కమిషన్?

జ. కొఠారి కమిషన్

62. సెకండరీ విద్యా కమిషన్ పాఠ్యప్రణాళికకు సంబంధించి ఎన్ని సూత్రాలు సూచించారు?

జ. ఐదు 1. అనుభవ సాకల్య సూత్రం 2. వైవిధ్యతా సామ్యతా సూత్రం 3. సామాజిక జీవితంతో సంబంధం సూత్రం 4. విరామకాల వినియోగ శిక్షణా సూత్రం 5. విషయాల అంతస్సంబంధాల సూత్రం

63. వివిధ కార్యకలాపాల ద్వారా విద్యార్థులు పొందే అనుభవాల్ని పాఠ్యప్రణాళికలో అంతర్గతం కావాలి అని తెలిపే సూత్రం?

జ. అనుభవ సాకల్య సూత్రం

64. వైయక్తిక భేదాలకు అనుగుణంగా వ్యక్తిగత అవసరాలు, అభిరుచులకు తావు ఉండేలా ప్రణాళికలో తగినంత వైవిధ్యం, సామ్యత ఉండాలి అని తెలిపే సూత్రం?

జ. వైవిధ్యతా సామ్యతా సూత్రం

65. తాము స్థానిక సమాజంలో అవిభాజ్య అంగం అనే చైతన్యవంతమైన భావన విద్యార్థికి ఉపాధ్యాయుడు కలిగించాలి అని తెలిపే సూత్రం?

జ. సామాజిక జీవితంలో సంబంధ సూత్రం

66. పని, విరామం రెండింటికీ విద్యార్థులను ఆయత్తం చేసే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి అని తెలిపే సూత్రం?

జ. విరామకాల వినియోగ శిక్షణా సూత్రం

67. ప్రతి విషయం అధ్యాయాన్ని విభాగాలుగా తీర్చి, దాన్ని నిత్య జీవితంతో సమ్మిళితం చేయాలి అని తెలిపే సూత్రం?

జ. విషయాల అంతస్సంబంధాల సూత్రం

68. సహసంబంధం అంటే?

జ. వివిధ పాఠ్య విషయాల అంతస్సంబంధం

69. సాధారణ విజ్ఞాన రంగంలో కొంత వరకు విద్యా ప్రణాళికలోని వివిధ భాగాల మధ్య అనుసంధానం చేయడానికి పాఠ్య విషయాలలోని సంబంధిత అంశాలను కనుక్కోని వినియోగించడమే ?

జ. సహసంబంధం

70. సహసంబంధం ఎన్ని రకాలు?

జ. రెండు

1. అంతర్గతంగా ఏర్పడే సహసంబంధం 2. పాఠ్యవిషయ సహసంబంధం

71. విద్యార్థి చదువుకునే అంశాన్ని లేదా సంఘటనలను తాను ఇతరత్రా తెలుసుకునే సంబంధిత విజ్ఞానంతో జోడించడానికి ఉపాధ్యాయుడు ప్రయత్నిస్తాడు. ఇది ఏ సహసంబంధం?

జ. అంతర్గతంగా ఉండే సహసంబంధం

72. భారతీయ సాహిత్యాన్ని గురించి చదివినప్పుడు భారతదేశ చరిత్రను కూడా అధ్యయనం చేస్తాడు. రెండు పాఠ్య విషయాలల్లోని విజ్ఞానాన్ని అనుసంధానం చేసుకోవడానికి తోడ్పడుతుంటే ఇది ఏ సహసంబంధం?

జ. బాహ్య సహసంబంధం

73. పరస్పర సంబంధిత విషయ క్షేత్రాలను ఏకీకరించే ప్రయత్నమే సమైక్య ప్రణాళిక?

జ. క్రో & క్రో

74. పాఠ్య విషయాల సరిహద్దులను పాటించకుండా ఎంపిక చేసిన కొన్ని అంశాల పరంపర ద్వారా సాధించవచ్చునేది ఏ సంబంధం?

జ. సమైక్య సంబంధం

75. ఏ ఉపగమంలో పాఠ్యాంశాలను కొన్ని విభాగాల కింద వర్గీకరించి ప్రతి విభాగాన్ని పాఠాల కింద విభజిస్తారు?

జ. యూనిట్ ఉపగమం లేదా విభాగ ఉపగమం

76. సెకండరీ స్కూళ్లలో సామాజిక అధ్యయనాల బోధన అనే గ్రంథాన్ని రచించినవారు?

జ. బైనింగ్ పేరుగల ఇద్దరు అమెరికన్ రచయితలు

77. రెండు సంఘటనల పరస్పర సంబంధాలను అధ్యయనం చేయడం వల్ల ఈ సంఘటనలను మీద అవగాహన అభివృద్ధి చెందుతుంది. అని తెలిపిన వారు?

జ. బైనింగ్ & బైనింగ్

SAKSHI

78. బోధనలో యూనిట్ ఉపగమం రూపొందించిన విద్యావేత్త?

జ. డా. హెచ్.సి. మారిసన్ (చికాగో విశ్వవిద్యాలయం)

79. ప్రతి విభాగం పాఠ్యాంశాల కూర్పులో ఏర్పడిన ఒక ప్రధాన భాగం. ఇవి సంబంధిత పాఠ్యాంశాల సముదాయాన్ని సూచిస్తుంది. అందువల్ల దాన్ని పాఠ్యవిభాగం అంటారు అని నిర్వచించినవారు?

జ. బైనింగ్ అండ్ బైనింగ్

80. ఓ అభ్యసన విభాగం మానసిక పరిసరంలో సమగ్రంగా, ప్రముఖంగా ఉండే ఒక అంశం. దాన్ని అధ్యయనం చేయడం వల్ల విద్యార్థి వ్యక్తిత్వం అనుకూల రీతిలో పెంపొందుతుంది అని చెప్పింది?

జ. డా. మారిసన్

81. అభ్యాసకుడు సమీక్షా పూర్వక పరిచయం కింద ఊహించే విషయ సమాచార సమూహం?

జ. ట్రస్టన్

82. అభ్యాసకుడు సమర్థవంతంగా, జీవన పరిస్థితులకు అనుగుణంగా నడపడానికి మార్పుచేయడానికి ఉద్దేశితమైన అర్థవంతమైన అభ్యసనానుభవాన్ని సమకూర్చడానికి దోహదం చేసేదే యూనిట్?

జ. హన్నా, హాగ్‌మాన్, పోటర్

83. అంశం అనేది సామాన్య శాస్త్రం లేదా ఇతర శాస్త్రాల సమగ్రమైన అంశక్షేత్రం?

జ. హెన్రీ మారిసన్

84. విద్యార్థిలో నిబిడీకృతమై ఉన్న అభిలషణీయమైన ఫలితాలు వెలికి తీయడానికిగాను క్రమ పద్ధతిలో పొందుపరచిన విషయ అనుభవాల నిర్మాణం అంశం?

జ. వెస్లీ

85. సాంఘిక శాస్త్రంలో బోధనాంశం అనేది ఏమిటి? ఎలా, ఎక్కడ ఒక ముఖ్య విషయాన్ని బోధించాలి అనే ప్రశ్నలకు జవాబు చెప్పగల సమగ్ర బోధనాభ్యసన ప్రణాళిక అని నిర్వచించినవారు?

జ. రిచర్డ్

86. యూనిట్ రూపకల్పన వేటిని దృష్టిలో ఉంచుకొని తయారు చేయాలి?

జ. విద్యార్థుల అవసరాలు, అభిరుచి, సామర్థ్యాలు

87. యూనిట్ ఎన్ని రకాలు?

జ. 5

1. వనరుల యూనిట్ 2. బోధనా యూనిట్ 3. విషయజ్ఞాన అంశం యూనిట్

4. అనుభవ ప్రాముఖ్యత యూనిట్ 5. నిర్మాణాత్మక యూనిట్

88. తరగతికి అనుగుణంగా యూనిట్‌కు కూర్చోటానికి ఉపాధ్యాయుడికి ఏ రకమైన యూనిట్ ఉపయోగపడుతుంది?

జ. వనరుల యూనిట్

89. జ్ఞాననిధిలాగ ఉపాధ్యాయుడికి ఉపకరించే యూనిట్ ?

జ. వనరుల యూనిట్

90. తరగతిలో చేపట్టిన పని విభాగం అభివృద్ధిని తెలిపేది?

జ. బోధనా యూనిట్

91. ప్రత్యేక ఉద్దేశాల సాధనకనువుగా ఉండే యూనిట్?

జ. బోధనా యూనిట్

92. విషయజ్ఞాన యూనిట్‌లోని విభాగాలు ఎన్ని?

జ. నాలుగు

1. ప్రకరణ అంశం
2. సాధారణీకరణ అంశం
3. పరిసరాల అంశం
4. అనుభవ ప్రాముఖ్యత సూత్రం

93. విద్యార్థులకు చెందిన నిజజీవిత సన్నివేశాలు, లేదా సమస్యలకు సంబంధించిన యూనిట్?

జ. విషయజ్ఞాన యూనిట్

94. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలోని విద్యావేత్త?

జ. జోన్స్

95. నిర్మాణాత్మ యూనిట్ పథకాన్ని రూపొందించినవారు?

జ. జోన్స్

96. మోరిసన్ బోధనా ప్రణాళికలో సోపానాలు?

జ. అన్వేషణ, ప్రదర్శన, సాంశీకరణ, వ్యవస్థీకరణ పునఃపఠన

97. ఏ పద్ధతిలో ఉపాధ్యాయులకు విశేషమైన విషయజ్ఞానం ఉండాలి. అంశానికి సంబంధించిన పూర్తి అవగాహన ఉండాలి?

జ. అంశాల పద్ధతి

98. మొత్తం కోర్సును కొన్ని నిర్ణీత దశల్లో విభజించాలి అని తెలిపే పద్ధతి?

జ. కాలక్రమ ఉపగమం

SAKSHI

99. మానసిక శాస్త్రం సూత్రాలపై ఆధారపడి రూపొందింది?

జ. ఏక కేంద్ర ఉపగమం

100. పాఠ్య ప్రణాళిక నిర్మాతలు క్రమానుగతంగా వచ్చే?

జ. ఏక కేంద్ర ఉపగమం

101. అధ్యయనాంశాలు పునరావృతమై విద్యార్థుల మానసిక ప్రవృత్తాలకు అనుకూలానుసరణం పొందడం ఏ ఉపగమం?

జ. ఏక కేంద్ర ఉపగమం

102. ఏ ఉపగమంలో బాలబాలికలు విషయాల సంపూర్ణ సమైక్యతను గమనిస్తారు?

జ. ఏకకేంద్ర ఉపగమం

103. ప్రారంభంలో అధ్యయనాంశాలన్నీ సంగ్రహారూప చిత్రంగా ఉండి క్రమంగా వాటి వివరణాత్మకత పెరుగడం ఏ ఉపగమం?

జ. ఏక కేంద్ర ఉపగమం

104. ఏ ఉపగమంలో అభ్యసనాక్రమం పురోగమనం చెందుతుంది?

జ. ఏక కేంద్ర ఉపగమం

105. సాంఘిక అధ్యయన పరిధిని మాత్రమే కాక దానిలోని పాఠ్యాంశాల వరుసక్రమాన్ని కూడా పరిశీలించడం వల్ల పాఠ్య క్రమంలో వర్గీకరించిన పాఠ్యాంశాలు తెలుస్తాయి అని చెప్పిన వారు?

జ. డోరాథీ మీక్లూర్ ఫ్రేజర్, ఎడిథ్‌వెస్ట్

106. ఎంపిక చేసిన పాఠ్యాంశాల లంబవ్యక్తీకరణలోని ఆకారం గడియారంలోని స్ప్రింగ్‌లాగ ఒక కేంద్ర స్థానం నుంచి వంపు తిరిగిన ఆకారంగా కనిపిస్తుంది. ఇది ఏ ఉపగమం?

జ. వర్తులాకార ఉపగమం

107. సామాజికాధ్యయనాల పాఠ్యాంశాలను పూర్తిగా అవగాహన చేసుకోవడానికి తోడ్పడేది?

జ. వర్తులాకార ఉపగమం

108. ఏ దృక్పథం వల్ల విద్యార్థుల్లో దేశకాలాలను గురించి భావన వృద్ధి చెందడం కష్టమవుతుంది?

జ. వర్తులాకార ఉపగమం

109. మన పాఠశాలలోని అభ్యసనలో ఎంతో భారం విద్యార్థులపై పడిందని పేర్కొన్న కమిటీ?

జ. 1993లో యశ్‌పాల్ కమిటీ

110. రెండు లేదా మూడు పాఠ్యవిషయాలను విలీనం చేయడాన్నేమంటారు?

జ. సమ్మిశ్రణం

111. సమ్మిశ్రణం అంటే అర్థం?

జ. అవిభక్త సంశ్లిష్టత

112. ఉద్దేశించిన లక్ష్యాలను సాధించడం కోసం పాఠ్య విషయాల మధ్య సరిహద్దులను తొలగించి వివిధ రంగాలనుంచి పాఠ్య విషయ సామగ్రులను అవసరమున్న మేరకు సేకరించడం ?

జ. సమ్మిశ్రణ ఉపగమం

113. ఎంపిక చేసుకొని విద్యార్థులకు అందించవలసిన జ్ఞానాన్ని ఒక క్రమపద్ధతిలో ప్రత్యేకంగా రాసి పొందుపరిచిన దాన్ని ఏమంటారు?

జ. పాఠ్యగ్రంథం

114. తరగతి గది ఉపయోగం కోసం ఆయా రంగాల్లో ప్రతిభ గల వ్యక్తులతో సాధారణ బోధనా ప్రక్రియలతో రూపొందించిన పుస్తకం అని నిర్వచించిన వారు?

జ. వెబ్‌స్టర్

115. పాఠ్యపుస్తకం ఒక బోధనాపరికరం. బోధనా విషయాన్ని ప్రతిపాదించడానికి సహకరించే విషయాలు కలిగి ఉండే ఒక పుస్తకం అని నిర్వచించినవారు?

జ. వెబ్‌స్టర్

116. ఏది విద్యావిధానంలో అంతర్భాగమని ప్రపంచమంతట గల విద్యావేత్తల అభిప్రాయం?

జ. పాఠ్య పుస్తకం

117. విద్యార్థుల సందేహాలను నివృత్తి పరచడానికి విద్యార్థి పనిలో తప్పొప్పులను గుర్తించడానికి, విద్యార్థి తల్లిదండ్రులకు ఒక స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా ఉపయోగపడేది?

జ. పాఠ్య గ్రంథాలయం

118. విద్యార్థికి స్వయం బోధన ఉపకరణం?

జ. పాఠ్య గ్రంథం

119. బోధనాపద్ధతులకు మూలాధారం?

జ. పాఠ్య గ్రంథం

120. ఇంటివద్ద పునశ్చరణకు తోడ్పడి విద్యార్థి మరుపును తగ్గించి జ్ఞాపకశక్తిని పెంపొందించేది?

జ. పాఠ్య గ్రంథం

121. పాఠ్యగ్రంథం లేకుండా ఉండే ఆధునిక విద్యావ్యవస్థ డెన్మార్క్‌లో ప్రిన్స్‌లేని హ్యామ్లెట్‌వలె ఉంటుంది అని తెలిపిన కమిటీ?

జ. 1945లో కేంద్ర సలహాసంఘం నియమించిన కమిటీ

122. ఉపాధ్యాయుడు నూతన విషయాలన్నింటిని తెలుసుకోవడానికి తనను తాను సిద్ధపరచుకోవడానికి అవసరమైంది?

జ. ఉపాధ్యాయుల కరదీపిక

123. ఉపాధ్యాయుల కరదీపికను ఏమంటారు?

జ. ఉపాధ్యాయుల హ్యాండ్‌బుక్

124. సాంఘిక అధ్యయనాల విషయ అవగాహనకు, బోధనా పద్ధతి ఎంపికకు కూడా ఉపాధ్యాయునికి అవసరమైంది?

జ. హ్యాండ్‌బుక్

125. విద్యార్థులు పనిచేస్తూ లేదా కృత్యాల ద్వారా అభ్యసనం చేయడానికి ఉపయోగపడేవి?

జ. వర్క్‌బుక్

126. విద్యార్థుల్లో ముఖ్యంగా నైపుణ్యాలను పెంచడానికి ఎంతగానో ఉపయోగపడేది?

జ. వర్క్‌బుక్

127. విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా, తమంతట తామే చదువుకోవడానికి, అభ్యసనం మీద ఆసక్తి పెరగడానికి దోహదపడేది?

జ. వర్క్‌బుక్ లేదా విద్యార్థుల క్రియాదీపిక

128. ఉపాధ్యాయుని సమర్థత, వృత్తిపరమైన అభివృద్ధి సాంఘిక అధ్యయనాల బోధనను ప్రభావితం చేసేది?

జ. ఉపాధ్యాయుల కరదీపిక

129. పాఠ్యపుస్తకాలను ముద్రించి ప్రచురించి, సంబంధించిన వారందరికి సరఫరా చేసే బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించినప్పుడు దాన్ని ఏమంటారు?

జ. జాతీయకరణ(పాఠ్యపుస్తకాల)